# అట్టడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలు అందేలా కృషిచేయాలి



కంజర గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, గ్రామస్తులు

- భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి అశ్విన్ శ్రీవాత్సవ
- వికసిత్ భారత్ సంకల్పయాత్రకు విశేష స్పందన

మోపాల్ (ఖలీల్‌వాడి) / ఇందల్వాయి, డిసెంబర్ 17 : ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాల ఫలాలు అట్టడుగు వర్గాల వారికి అందేలా కృషి చేయాలని భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి అశ్విన్ శ్రీవాత్సవ అన్నారు. అర్హులైన వారు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని, జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకున్నప్పుడే ప్రభుత్వ సంకల్పం నెరవేరి, ఆయా పథకాలకు సార్థకత చేకూరుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీలుగా చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రను మోపాల్ మండలం కంజర, డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్‌పల్లిలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. జిల్లాలోని 530 గ్రామపంచాయతీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, సంకల్ప యాత్రను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా గ్రామ, జిల్లాస్థాయి కమిటీలను ఏర్పాటు చేశామని చెప్పారు. సంకల్పయాత్ర సందర్భంగా అర్హులకు పథకాల్లో లబ్ధి చేకూర్చేలా చూస్తున్నామని తెలిపారు. ఆయా గ్రామాల్లోని ప్రజల నుంచి వివిధ పథకాల కింద దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలు, వాల్‌పోస్టర్లు, క్యాలెండర్లను ఆవిష్కరించి, గ్రామస్తులకు పంపిణీ చేశారు.

ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్యసేవలందించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో గోవింద్, డీఆర్డీవో చందర్, డీపీవో జయసుధ, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేశ్, ఎన్‌వైకే కో-ఆర్డినేటర్ శైలి బెల్లాల్, డిచ్‌పల్లి ఎంపీపీ గద్దె భూమన్న, సర్పంచ్ నర్సయ్య, ఎంపీటీసీ సౌమ్య, ఎంపీడీవో గోపి, మోపాల్ ఎంపీవో ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు సామూహిక అయ్యప్ప పడిపూజ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మాలధారులు

కోటగిరి, డిసెంబర్ 17 : మండలకేంద్రంలోని శ్రీ సాయి అయ్యప్ప సన్నిధానం వద్ద సామూహిక అయ్యప్ప మండల మహాపడి పూజను ఈనెల 19వ తేదీ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పోల విఠల్‌రావు గుప్తా తెలిపారు. ఆదివారం ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. ఉదయం 7 గంటల నుంచి చంద్రమౌళి వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు కొనసాగనున్నట్లు తెలిపారు. మాలధారులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## నేడు కాకతీయ కాలువకు నీటి విడుదల

మెండోరా, డిసెంబర్ 17 : శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి యాసంగి పంటలకు కాకతీయ కాలువ ద్వారా సోమవారం ఉదయం నుంచి నీటిని విడుదల చేయనున్నట్లు ఏఈఈ రవి తెలిపారు. కాకతీయ కాలువ ద్వారా వదిలిన నీటిని రైతులు పంటల కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు అధికారులకు సహకరించాలని కోరారు. అంతేగాకుండా కాకతీయ కాలువ నీటి విడుదలతో కాకతీయ కాలువకు అనుసంధానంగా ఉన్న జెన్‌కో జల విద్యుత్పత్తి కేంద్రంలో విద్యుదుత్పత్తి ప్రారంభించనున్నట్లు డీఈఈ శ్రీనివాస్ తెలిపారు.

విద్యుదుత్పత్తి ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091.00 అడుగులు (90.313 టీఎంసీలు) కాగా ఆదివారం సాయంత్రానికి 1088.60 అడుగులు (78.342 టీఎంసీలు) నీటి నిల్వ ఉందన్నారు.

## 'పదవి నుంచి తొలగించేందుకు ఎమ్మెల్యే కుట్ర'



ఆందోళన నిర్వహిస్తున్న బీఆర్ఎస్ దళిత ప్రజాప్రతినిధులు

ఆర్మూర్‌టౌన్, డిసెంబర్17: దళితుడైన తనను అగ్రవర్ణల నాయకులు పదవి నుంచి తొలగించే కుట్ర చేస్తున్నారని మాక్లూర్ ఎంపీపీ మాస్త ప్రభాకర్ ఆరోపించారు. ఆర్మూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ దళిత ప్రజా ప్రతినిధులు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి ధనబలంతో తనకు మద్దతుగా ఉన్న ఎంపీటీసీలను కొనుగోలు చేసి అవిశ్వాసం ప్రవేశపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మాక్లూర్ ఎంపీటీసీ-2 మీరాభాయిని కిడ్నాప్ చేశానని కేసులు పెట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఫోన్ చేసి బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి చేస్తున్న కుట్రపై దళిత సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్, పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తానని వెల్లడించారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఇందల్వాయి, డిసెంబర్ 17 : నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 1994-97 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. రూరల్ మండలంలోని బర్ధిపూర్ శివారులో ఉన్న కృష్ణ హోటల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులందరూ ఒకే వేదికపై కలిసి, కళాశాలలో చదువుకున్నప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం ఉంటున్న ప్రాంతాలు, ఉద్యోగాలు, కుటుంబీకుల వివరాలను తెలుసుకొని రోజంతా సందడిగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గంగాధర్, వినోద్‌కుమార్, మధుసూదన్, మాలిక్, సత్యశోధక్, నర్సయ్య, సత్యనారాయణ, ఇబ్రహీం, గంగాధర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సురేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



రుద్రూర్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు

వర్ని/ కోటగిరి / రుద్రూర్/చందూర్, డిసెంబర్ 17 : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను బాన్సువాడ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. వర్నిలో నాయకులు కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు పంచిపెట్టారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వర్ని జడ్పీటీసీ సభ్యుడు బర్దావల్ హరిదాస్, వర్ని సహకార సంఘం అధ్యక్షుడు నామాల సాయిబాబా, ఏఎంసీ వైస్ చైర్మన్ వెలగపూడి గోపాల్, బీఆర్ఎస్ నాయకులు రెడ్డి వీర్రాజు, మేక బుజ్జి, పెనిమర్తి శ్రీహరి, జాస్తి శివనాగేశ్వరరావు, అబ్దుల్ గఫార్, అహ్మద్, కల్లాలి గిరి, తడుగూరి దత్తు, అబ్దుల్ సత్తార్, వెంకాగౌడ్ తదితరులు పాల్గొన్నారు. కోటగిరి మండలంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సర్పంచ్ పత్తి లక్ష్మణ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అనిల్ కులకర్ణి, నాయకులు పాల్గొన్నారు. రుద్రూర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పటాకులు కాల్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్, కార్యదర్శి బాలరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు తోట్ల గంగారాం, కార్యదర్శి సాయిలు, వైస్ ఎంపీపీ సాయిలు, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, సీనియర్ నాయకులు అక్కపల్లి నాగేందర్, ఖలీం, నర్సయ్య, సాయిలు, రమేశ్, సర్పంచులు ఖాదర్, లక్ష్మణ్, గంగారాం, మోహన్ పాల్గొన్నారు.

చందూర్ మండలంలోని ఘన్‌పూర్‌లో నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో దాసరి గంగారాం, కృష్ణాగౌడ్, లాలాబోయి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌నకు క్రీడాకారుల ఎంపిక




చాంపియన్‌షిప్‌నకు ఎంపికైన క్రీడాకారులు

నిజామాబాద్ స్పోర్ట్స్, డిసెంబర్ 17 : అథ్లెటిక్ అసోసియేషన్ -నిజామాబాద్ ఆధ్వర్యంలో అథ్లెటిక్ చాంపియన్ షిప్ కోసం బాలబాలికలకు ఎంపిక పోటీలను నిర్వహించినట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నరాలత రత్నాకర్, రాజాగౌడ్ తెలిపారు. నాగారంలోని రాజారాం స్టేడియంలో పోటీలు నిర్వహించామని పేర్కొన్నారు. అబ్జర్వర్‌గా ఏలిటి ముత్యంరెడ్డి వ్యవహరించారు. పోటీల్లో 346 అథ్లెట్లు పాల్గొన్నారని, 13 మంది బాల బాలికలను ఫిబ్రవరిలో గుజరాత్‌లో నిర్వహించే అథ్లెటిక్ మీట్‌కు పంపనున్నట్లు తెలిపారు.

## ఓబీసీ కోటాను అమలుపర్చాలి

ఇందల్వాయి, డిసెంబర్ 17 : ఐసీఎస్ఎస్ఆర్ నిధుల ద్వారా నిర్వహించే విద్య, ఉపాధి అవకాశాలు ఓబీసీకి 27 శాతం కోటా అమలుపర్చాలని టీయూ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి చాదల్ లక్ష్మీనారాయణ అన్నారు. టీయూలో ఆయన ఆదివారం మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి ఈ కోటాను అమలుపరుస్తలేదని, దీంతో ఆర్థిక తోడ్పాటు లేక విద్యార్థులు పరిశోధనలకు దూరమయ్యారని తెలిపారు. కార్యక్రమంలో శివకుమార్, సంతోష్, వినయ్ పాల్గొన్నారు.

## జిల్లా గోసంగి సంఘ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



గోసంగి సంఘం జిల్లా నూతన కార్యవర్గం

సిరికొండ, డిసెంబర్ 17 : జిల్లా గోసంగి కుల సంఘం కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షుడిగా మల్లెల సాయిచరణ్, ప్రధానకార్యదర్శిగా శంకర్‌పల్లి సాయన్న, గౌరవ అధ్యక్షుడిగా సర్దార్ గంగనర్సయ్య, ఉపాధ్యక్షుడిగా అంకమల్ల మోహన్, బిక్కం బాలయ్య, కోశాధికారిగా సర్దాని ధర్మపురి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సుక్క భాస్కర్, అంకమల్ల శంకర్, అధికార ప్రతినిధిగా రాఘవులు, ప్రధాన కార్యదర్శిగా సర్జన్ సదానంద్, అంకమల్ల వెంకటేశ్‌ను ఎన్నుకున్నారు. తనను రెండోసారి గోసంగి సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు మల్లెల సాయిచరణ్ కులసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన

కోటగిరి, డిసెంబర్ 17 : మండలంలోని లింగాపూర్ గ్రామ పంచాయతీపరిధిలోని అడ్కాస్ లింగమయ్య ఆలయం వద్ద కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆలయ కమిటీ చైర్మన్ ముమ్మలనేని రాజశేఖర్ సభ్యుతో కలిసి ఆదివారం పరిశీలించారు. పనులు చురుకుగా కొనసాగుతున్నాయని వారు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, గ్రామపెద్దలు ఉన్నారు.

## జిల్లాలో సునీల్ బన్సాల్ పర్యటన



అర్బన్ ఎమ్మెల్యే తో బీజేపీలో చేరిన కార్పొరేటర్లు

నిజామాబాద్ క్రైం, డిసెంబర్ 17 : జిల్లాలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సాల్ ఆదివారం పర్యటించారు. ఆయన సమక్షంలో బీజేపీ కార్పొరేటర్లు సొంత గూటికి చేరారు. ఉమ్మడి జిల్లాలో గెలుపొందిన ముగ్గురు ఎమ్మెల్యేలను ఆయన సత్కరించారు.